# 21

# సిలువ యొక్క ఆకర్షణ

## 1 కొరింథీయులకు 1:18; గలతీయులకు 6:14

*“ 'నేను భూమిమీద నుండి పైకెత్తబడినయెడల అందరిని నాయొద్దకు ఆకర్షించుకొందునని చెప్పెను' ” (యోహాను 12:32).*

మనకు సిలువ ఎందుకు చాలా ఆకర్షిణీయంగా ఉంటుంది?

మన గ్రహింపును ఆకర్షిస్తుంది. చరిత్రలో ఒక సంఘటననుండి క్రైస్తవ్యము వచ్చింది. అది ఒక ఆలోచనకో, ఒక తత్వశాస్త్రమునకో, లేదా ఒక తీర్మానమునకో కుదించబడలేదు. అది ఒక వ్యక్తి (యేసు క్రీస్తు). అది దేవుడు చెప్పినది మాత్రమే కాదు గాని దేవుడు చేసినది కూడా.

ప్రపంచ ప్రమాణమును అనుసరించితే క్రీస్తు జీవితము ఓడిపోయినట్టుగా కనిపిస్తుంది. అందుచేత రోమా మరియు యెరూషలేము మార్చబడలేదు. యేసు పరలోకమునకు ఎక్కిపోయినప్పుడు, భక్తిపరులైన 120 మంది శిష్యులను మాత్రమే యెరూషలేములో విడిచి వెళ్ళాడు (అపొస్తలుల కార్యములు 1:11-15). వారు అందరు పరిచయం లేనివారు, చిల్లర డబ్బులు లేనివారు, మరియు రాజకీయ అధికారం లేనివారు (అపొస్తలుల కార్యములు 4:13). ఎలాగైనా, పేతురు మరియు ఇతర అపొస్తలులు పెంతెకొస్తు దినమందు ప్రసంగించినప్పుడు, మూడువేల మంది ప్రజలు బాప్తిస్మం పొందారు. యేసు మనకొరకు మరణించుట అనేది అన్ని సమయాలలో గొప్ప సంఘటనయని ఆలోచించిన వారెవరైన తీర్మానిస్తారు. మనలను కలుగజేసిన దేవుడు, ఆయన కుమారునియందు మనలో ఒకనివంటివాడాయెను. మనతో ఆయన భూమి మీద నడిచాడు మరియు ఆయన భుజముల మీద మన పాపములను సిలువ యొద్దకు మోసుకుపోయాడు! ఆశ్చర్యమైన కృప!

క్రీస్తు సిలువ శక్తికంటె భూమిమీద ఏ శక్తియు అధికమైనది కాదు. ఒక సిలువ లేకుండా క్రీస్తుని ప్రకటించుటకు నాగరికత ప్రయత్నిస్తుంది. మానవతావాదం క్రీస్తు లేని సిలువను ప్రకటిస్తుంది. ఒకటి బలియాగం లేకుండా ఉన్న మతము; మరొకటి బలిని కలిగి మతము కానిది. రెండూ విఫలమైనవే!

*మన లోతైన మనోభావాలను సిలువ ఆకర్షించుతుంది.* యేసు సిలువ పైన చనిపోవుట మన ఆగ్రహమును రేపుతుంది; మన మెప్పుకు బాధ కలిగిస్తుంది. దాని యొక్క అర్థము మన హృదయములను పగలగొట్టుచున్నది. “మరియు, నేను భూమి మీదనుండి పైకెత్తబడినయెడల అందరిని నాయొద్దకు ఆకర్షించుకొందునని” యేసు చెప్పెను (యోహాను 12:32). సిలువ యొక్క ఆకర్షణ శక్తి ప్రజలను దేవునియొద్దకు

ఆకర్షిస్తుంది. దానికి ఎంత దగ్గరకు చేరుతావో, అంత ఎక్కువ శక్తివంతమైనది. నీవు వణుకుదువు; నీవు ఏడ్చెదవు; నీవు సంతోషించెదవు! ఆలోచించి మరియు బాధతో స్వీకరించగలిగినది సిలువ మాత్రమే. రక్షణ అనునది ఒక వ్యాపార లావాదేవీలు కావు. ఉదాసీనము, దయ, కోపము మరియు సంతోషము, నీలో కలుగజేయబడును! ప్రతి దినము ఏదో ఒక క్రొత్త విషయం, ప్రత్యేకత మరియు తీవ్రత దానినుండి వచ్చును.

*మానవుని ఆత్మీయ గౌరవమును సిలువ ఆకర్షించుచున్నది.* సర్వశక్తిమంతుడైన దేవుడు బలవంతపెట్టగలడు; దానికి బదులుగా, ఆయన ఆహ్వానిస్తున్నాడు. దేవుడు బలాన్ని ప్రయోగించి లోబరచుకోడు. యేసు ప్రజలను దేవుని యొద్దకు ఆకర్షించును – కాని ఒత్తిడి చేయడు (యోహాను 6:44–47). సిలువ ప్రజలను నెట్టడం లేదు, బెదిరించడం లేక ఉపాయంతో ప్రజలను రాబట్టడంలేదు. యేసు యొక్క భౌతికమైన జీవితమును మరియు మరణమును గూర్చి పౌలు "దైవ భక్తిని గూర్చిన మర్మము" అని పిలిచాడు (1 తిమోతి 3:16). ఏ "పురాణము" ఒక వ్యక్తిని మార్చలేదు. యేసు ప్రజలను మార్చగలడు. ఆయన ప్రేమ ప్రజలను మార్చును. మనకు బదులుగా ఆయన జీవితమును యిచ్చునంతగా ఆయన మనలను ప్రేమించాడు, మనము నిత్యము ఆయనతో జీవించునట్లుగా – కాని మనమే నిర్ణయించుకొనవలయును.

*న్యాయబద్ధమైన నైతిక భావమును సిలువ ఆకర్షించుచున్నది.* సిలువ అనునది ప్రపంచంలో ఉన్నవాటిని "మైనస్" చేయుటకు దేవుని యొక్క "ప్లస్" గుర్తైయుంది, దాని పాదములయొద్ద ఎవరూ తటస్థంగా ఉండలేరు. మోసకారియైన కయప, గర్వం కలిగిన పిలాతు, మరియు హృదయంలేని హేరోదు చరిత్ర చేత తీర్పుతీర్చబడినారు. ఎవరు గెలిచారు? యేసు క్రీస్తు! ఆయన విజయమును మనము పంచుకొనుటకు మనలను పిలుస్తున్నాడు మరియు మనతో అందులో పాలుపొందుటకు యితరులను పిలుస్తున్నాడు. సిలువకు ముగింపు లేదు. యితరులకు యివ్వవలెను; ఇది ఒక్కటి మాత్రమే యివ్వడానికి తగినది. దానికి సమానమైన విలువగల దేనిని కాలక్రమంలో మనంతట మనం చేయలేం. పాపులు సిలువయందు తప్ప మరి దేనియందయినను మహిమపరచబడుదురని ఆలోచించలేం.

సిలువను గూర్చిన కథ ఎప్పుడూ చెప్పబడని ఒక గొప్ప కథ. సిలువ అతి యథార్థంగా, అతి లోతుగా, అతి పవిత్రంగా ఆకర్షించునది!

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*